# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 24-09-2026 నుండి 30-09-2026

**గత మూడు రోజులుగా వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణలో పాక్షికంగా మేఘావృత వాతావరణం నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షపాతం నమోదైంది. గత మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రత 24-25° డిగ్రీల సెల్సియస్ కాగా, కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21° డిగ్రీల సెల్సియస్ గా నమోదైంది.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

రాబో ఐదు రోజులలో ప్రాంతమంతటా సాధారణంగా మేఘావృతం నుంచి పూర్తిగా మేఘావృతమైన వాతావరణం కొనసాగుతూ, తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులతో పాటు అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ కాలం చివరి భాగంలో వర్షపాతం క్రమంగా తగ్గే అవకాశం ఉండగా, ఆ తర్వాత తక్కువ వర్షపాతం నమోదయ్యే పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.సగటు

- సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు - 26.7°C
- సగటు కనిష్ట ఉష్ణోగ్రతలు - 21.1°C

**మొదటి రోజు (24/09/2026 08:30 గంటల నుండి 25/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు బలమైన ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 50–60 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40–50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు (25/09/2026 08:30 గంటల నుండి 26/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40—50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు (26/09/2026 08:30 గంటల నుండి 27/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40—50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (27/09/2026 08:30 గంటల నుండి 28/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**ఐదవ రోజు (28/09/2026 08:30 గంటల నుండి 29/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**కూరగాయలు**

- రాబోయే వారం రోజులలో భారీ వర్ష సూచనలు ఉన్నందున పంట తోటల్లో నీరు నిలిచే అవకాశం ఉంది. రైతులు నీరు నిల్వ ఉండకుండా అదనపు నీరు 48 గంటలలో బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలి.
- అధిక తేమతో కూడిన వాతావరణంలో కూరగాయ పంటల్లో (టమాటో, వంకాయ, మిరప) వేరుకుళ్లు, కాండం కుళ్లు వంటి తెగుళ్లు సోకే అవకాశం ఉంది. తెగులు లక్షణాలు కనిపించినట్లయితే, వర్షం లేని రోజులలో కాపర్ ఆక్సీక్లోరైడ్ 50% WP @ 3 గ్రా./లీటరు నీటికి కలిపి ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల వేర్లు తడిచేలా కాండం చుట్టూ ఉన్న నేలపై పోయాలి.

- కూరగాయ పంటల్లో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ 2 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- రబీ పంటలా సాగుకు అనువైన పంటలు మరియు రకాలను ఎంపిక చేసి, నాణ్యమైన విత్తనాలను ముందుగానే సమకూర్చుకోవాలి. నారుమడి అవసరమైన ఉల్లి, క్యాబేజీ, కాలీఫ్లవర్, లాంటి పంటలను అక్టోబర్ మొదటి వారంలో నారు పోసుకోవాలి.
- మిరప

  - వాతావరణ సూచనలను దృష్టిలో ఉంచుకుని, నల్ల తామర పురుగు, తెల్లదోమ మరియు నల్లి పురుగుల ఉధృతిని క్రమం తప్పకుండా గమనించాలి.
  - నల్ల తామర పురుగు పర్యవేక్షణకు నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 8–10, తెల్లదోమకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 8–10 ఏర్పాటు చేయాలి.
  - నల్ల తామర పురుగు ఉధృతి అధికంగా ఉంటే, స్పినోసాడ్ 45% SC @ 0.3 మి.లీ./లీటరు మరియు తెల్లదోమ ఉధృతి అధికంగా ఉంటే, స్పైనెటోరామ్ 11.7% SC @ 0.5 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - పొడి మరియు వేడి వాతావరణంలో లేత ఆకులపై నల్లి పురుగు ఉధృతిని గమనించి, అవసరమైతే స్పైరోమెసిఫెన్ 22.9% SC @ 1.0 మి.లీ./లీటరు లేదా అబామెక్టిన్ 1.9% EC @ 0.5 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పండ్లు

- మామిడి

  - ఆకు గూడుకట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - కొత్తగా చిగురించిన ఆకులపై పక్షి కన్ను తెగులు గమనిస్తే, కార్బెండజిమ్ మందును 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
  - చెట్టు బెరడులో ఉన్న తేనెమంచు పురుగులను నివారించడానికి ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి బెరడు పూర్తిగా తడిచేటట్టుగా పిచికారీ చేయాలి.
  - కొత్త చిగుర్లు వచ్చినచో సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని (ఫార్ములా-4) 5 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - వర్షం పడే సమయంలో పిచికారీ చేయకూడదు.

- జామ

  - టీ దోమ మరియు గజ్జి తెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి. ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీటరు + (కార్బెండజిమ్ +

మాంకోజెబ్) @ 2 గ్రా./లీ. చొప్పున పిచికారీ చేయాలి. వర్షం పడే సమయంలో పురుగుమందులు పిచికారీ చేయకూడదు.

- జామతోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 4–8 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.
- వర్షం తగ్గిన తర్వాత, 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి చెట్టు పాదులో 500 గ్రా. యూరియా మరియు 400 గ్రా. పొటాష్ (MOP) వేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి

  - నిమ్మ మరియు బత్తాయి తోటలలో, వర్ష సూచన దృష్ట్యా, చెట్ల పాదుల నుండి అదనపు నీటిని బయటకు పంపడానికి తగిన నీటి పారుదల కాలువలను ఏర్పాటు చేయాలి.
  - వర్షం తగ్గిన తర్వాత, నిమ్మ మరియు బత్తాయి తోటలలో ఆకు ముడత/పాముపొడ నివారణకు ముందుజాగ్రత్తగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- నేరేడు - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు మరియు అల్లం
  - దుంపకుళ్లు వ్యాధి తీవ్రంగా లేకపోతే, సమగ్ర వ్యాధి నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ట్రైకోడెర్మా/సూడోమోనాస్ ఆధారిత జీవ నియంత్రణను చేర్చవచ్చు. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్నట్లైతే మెటలాక్సిల్ + మాంకోజెబ్ లేదా COC 2 గ్రా./లీటర్ డ్రిప్ ద్వారా గానీ లేదా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవాలి.
  - సెప్టెంబర్ రెండవ పక్షంలో బూస్టర్ (సూక్ష్మపోషక సూత్రం) @ 5 గ్రా./లీటర్ నీటికి ఆకులపై పిచికారీ చేయడం వల్ల పసుపు మరియు అల్లం దిగుబడి మెరుగుపడుతుంది.
  - దుంపలకు దుంప ఈగ దాడిని నియంత్రించడానికి ప్రొఫెనోఫాస్ లేదా డైమెథోయేట్ @ 2 మి.లీ./లీటర్ నీటికి డ్రెంచింగ్ లేదా డ్రిప్ ద్వారా ఇవ్వాలి. కార్బోఫ్యూరాన్ 3g గుళికలు @ 5–10 కిలోలు/ఎకరానికి వేయవచ్చు.
  - అల్లం మరియు పసుపు పంటలో 1 నుండి 2 శాతం ఆకుమచ్చ లేదా తాటాకు మచ్చ తెగులు కనిపించగానే కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2.0 గ్రా./లీటరుకు లేదా అజోక్సీస్ట్రోబిన్ + టెబ్యుకోనజోల్ @ 2.0 గ్రా./లీటరుకు లేదా ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ + టెబ్యుకోనజోల్ @ 1.5 గ్రా./లీటరుకు ఉండే విధంగా ఆకుల మీద

పిచికారీ చేసుకోవాలి. స్టిక్కర్ లేదా సబ్బు ద్రావణాన్ని స్ప్రే మందుకు కలిపి పిచికారీ చేయడం ద్వారా తెగులు మందు ఆకుల మీద జారిపోకుండా ఉండి, సమర్ధవంతంగా పనిచేస్తుంది.

- ఆయిల్ పామ్ - మొక్కల్లో మొవ్వు కుళ్లు మరియు గెల కుళ్లు లక్షణాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. లక్షణాలు గమనించినట్లయితే, నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటరు లేదా కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటరు, మొక్క మొవ్వు భాగం మరియు గెలలు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

పూలు

- తేలికపాటి నుండి మోస్తరువర్షాల వలన పూల తోటలలో (చామంతి, బంతి, గులాబి, జెర్బెరా) వేరు కుళ్ళు మరియు శిలీంధ్ర (ఫంగల్) తెగుళ్లు వ్యాపించే అవకాశం ఎక్కువ.
- మడులు మరియు చాలల్లో వర్షపునీరు నిలవకుండా వెంటనే బయటకు పోయేలా కాలువలను శుభ్రం చేయాలి. నిల్వ నీటి వల్ల వేరుకుళ్ళు ఏర్పడి మొక్కలు చనిపోతాయి.
- తోటలో తెగులు ఉధృతి తగ్గడానికి నీటిలో నానిన, కుళ్ళిన లేదా బాగా తెగులు సోకిన కింది ఆకులను కోసి దూరంగా తీసుకెళ్లినాశనం చేయాలి.
- బంతిలో ఆకుమచ్చతెగులు, చామంతిలో నల్ల మచ్చలు మరియు ఎండు తెగులు నివారణకు కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.